# రామాయణ కల్పవృక్షావతరణం

## రూపకం

(ఐదు వ్యాసములతో)



జె. వెంకటేశ్వర రావు

# రామాయణ కల్పవృక్షావతరణం

## రూపకం

## (ఐదు అనుబంధ వ్యాసములతో)

జె. వెంకటేశ్వరరావు

**"వాల్మీకి - విశ్వనాథ దర్శించిన సీతారాముల దాంపత్య వైభవము"**

గ్రంథ రచయిత

# రామాయణ కల్పవృక్షావతరణం

## రూపకం

## (ఐదు అనుబంధవ్యాసములతో)

## జె. వెంకటేశ్వరరావు

'షోడశి', శ్యామలానగర్ – మొదటి వీధి,

గుంటూరు – 522006.

ఫోన్ : 0863–2358876,

సెల్ నెం: 9290242185

ముద్రణ – 2011

వెల : రూ 80/-

ముద్రణ : **సుదర్శన్ ప్రింటర్స్**, 17/2, అరండల్‌పేట,

గుంటూరు–2. ఫోన్ : 2246245

# రామాయణ కల్పవృక్షావతరణం

# రూపకం

## పాత్రలు

### మొదటి దృశ్యం

1. విశ్వనాథ సత్యనారాయణ
2. విశ్వనాథ వెంకటేశ్వర్లు
3. విశ్వనాథ రామమూర్తి

### రెండవ దృశ్యం

1. విశ్వనాథ సత్యనారాయణ
2. చెళ్ళపిళ్ళ వేంకటకవి
3. వేలూరి శివరామశాస్త్రి
4. వేటూరి ప్రభాకరశాస్త్రి

### మూడవ దృశ్యం

1. చెళ్ళపిళ్ళ వేంకట కవి
2. దివాకర్ల తిరుపతిశాస్త్రి
3. నన్నయ భట్టారకుడు
4. తిక్కన సోమయాజి
5. ఎఱ్ఱా ప్రగడ
6. భక్తకవి పోతన
7. శ్రీనాథుడు
8. నాచన సోముడు
9. శ్రీకృష్ణదేవరాయలు
10. పెద్దనామాత్యుడు
11. రామకృష్ణుడు

### నాల్గవ దృశ్యం

1. శిష్యుడు
2. తుమ్మపూడి కోటీశ్వరరావు
3. పేరాల భరతశర్మ
4. ధూళిపాళ శ్రీరామమూర్తి
5. కోవెల సంపత్కుమారాచార్య
6. కోవెల సుప్రసన్నాచార్య
7. కోగంటి సీతారామాచార్యులు

### తెరవెనుక గొంతుకలు

1. స్ఫూర్తిశ్రీ
2. కరుణశ్రీ
3. లక్ష్మణదాసు
4. విశ్వనాథ సత్యనారాయణ
5. వేదపఠనం

# రామాయణ కల్పవృక్షావతరణం

## రూపకం

## మొదటి దృశ్యం (1933)

## సముద్రతీరం - మచిలీబందరు

(శ్రీవిశ్వనాథ సత్యనారాయణ పూజగదిలో శివాభిషేకము చేస్తున్నారు. ముగింపు సూచనగా స్తోత్రం చివరిభాగం వినిపించింది. పూజ పూర్తి చేసిన విశ్వనాథ అంతర్ముఖుడై ధ్యానంలో ఉంటాడు. రెండుమూడు నిమిషాల నిశ్శబ్దం తరువాత శంఖారావం, డమరుక ధ్వని, గజ్జెల చప్పుళ్ళు వినిపిస్తాయి.)

విశ్వనాథ : (హఠాత్తుగా ఉద్విగ్నుడై)

ఆకర్ణించెద నేమియో ప్రమథ శంఖారావమో! జాట వీ
థీకల్లోల తరంగ దేవతటినీ దీప్తారవంబో! కుభృ
చ్ఛ్రీకన్యామణి పాదనూపురమణిక్రేంకారమో! నన్ని దే
కైకో నీ వరుదెంతు వీ ధ్వని యదే కాఁబోలు! విశ్వేశ్వరా!
(ఒక నిమిషం విరామం అనంతరం)

ఆఁ (నిశ్చేష్టుడై) ఏమిటిది! సీతారాములు కనబడుతున్నారు! (కొంతసేపు దిగ్భ్రమలో ఉండి) రామమూర్తి, వెంకటేశ్వర్లు.....

రా.వెం. అన్నయ్యా!!

విశ్వ. ఇప్పుడేమయినా శబ్దం వినిపించిందా! వెలుగు కనిపించిందా ?

రామ. నీవేదో పద్యం చదివినట్టు సన్నగా వినిపించింది. మెరపుమెరసినట్లు ఒక్కక్షణం మిరుమిట్లు గొల్పింది.

వెంకట. అట్లా ఉన్నావేమిటి ? తీర్థం తీసుకో, పూజయిందిగా యీ అరటి పండ్లు తిను.

విశ్వ. తమ్ముళ్లూ! మీరు నమ్ముతారో లేదో - ఇప్పుడు నాకు సీతారాములు దర్శనమిచ్చారురా!

రామ. ఏమిటన్నయ్యా!

విశ్వ. అవును, నిజం! నేను అభిషేకం ముగించి స్వామి భావనలో ఉండగా కన్నులు మూతపడ్డట్టయింది. అంతలోనే మెరసినట్లనిపించింది, ఉరిమినట్లనిపించింది – ఎదురుగా సీతారాములు.

వెంకట. మన తెలుగు మహాకవులందరు ఈ దివ్యానుభవము పొందినవారే! స్వప్నంలో రాముడో, శివుడో, తండ్రితాతలో కనిపించటం, కావ్యం వ్రాయుమని ఆనతివ్వటం.

విశ్వ. అలనాడు పోతనగారికి దర్శనమిచ్చినట్లు నాకు జాగ్రద్దశలోనే దర్శనమిచ్చారు. సీతమ్మ ఎంత మృదువుగా పలికింది. "నాయనా! రామాయణం వ్రాయి. స్వామి తానుగా ఏమీ చెప్పడు. లోకమోహనమైన చిరునవ్వుతో చూస్తున్నాడంటే గ్రహించు. కవివి." అమ్మ మాటలలోని మాధుర్యంలో సొక్కి బదులు చెప్పలా. ఇంకా వినాలనిపించింది. అమ్మ మళ్ళీ చెప్పింది. రామ ప్రభువు 'సత్యం' అన్నాడురా; అంతే నాన్నగారి పిలుపులా వినిపించింది. లోకంలోకి వచ్చి మిమ్మల్ని పిలిచా.

వెంకట. అవునుగాని అన్నయ్యా! నాన్నగారు నిన్ను ఎన్ని తడవలు అడిగారు. "ఈ చిల్లర రచనలు ఎందుకురా, రామాయణం వ్రాయు" మని.

విశ్వ. అడిగింది నిజమే, నేను వ్రాస్తానన్నది నిజమే. కాని మన పరిస్థితి చూడు. నేను ఇవి వ్రాస్తేనే లోకంలో గుర్తింపు వస్తుంది. ఆంధ్రప్రశస్తి, కిన్నెరసాని పాటలు, శృంగారవీధి, గిరికుమారుని ప్రేమ గీతాలు, శశిదూతము – ఇవి చదువుతూనేగదా దేశంలో తిరుగుతూ డబ్బులు సంపాదిస్తున్నది. అదే మన జీవనోపాధి అయింది. నా 'జీవుని వేదన' మీరు గ్రహించలేరు. ఈ జీవితంలోని అనిత్యతాభావం ఎప్పుడూ స్మృతిలో ఉంటూనే ఉంది. ఎల్లవేళల నాగుండె శివకేశవులకు గుడియేకదా! అయినా బ్రదుకటం కోసం లోకంలో తక్కువ పనులు చేయవలసి వస్తున్నది.

రామ. అన్నా! బాధపడకు. మంచిరోజులు వస్తాయి.

విశ్వ. ఇప్పుడున్న ఆదాయం చాలటంలేదు. నవలలు బాగా చలామణిలో ఉన్నాయి. పత్రికల వాళ్లు వాటికి ప్రతిఫలం బాగానే ఇస్తున్నారు. 'ఏకవీర' తెచ్చిన పేరు

మీద చెల్లుబాటవుతవి. రెండు మూడు నవలలు నామనసులో మెదలుతున్నాయి.

రామ. నర్తనశాల, అనార్కలీ నాటకాలు అందరి ప్రశంసలు అందుకొన్నవి. వేనరాజు వ్రాస్తానన్నావు.

విశ్వ. దేశోద్ధారక శ్రీనాగేశ్వరరావు పంతులుగారికి ఋణపడి ఉన్నాను. వారు 'బసవపురాణాన్ని' సంస్కరింపించి ప్రచురించారు. దాని ఆధారంగా 'త్రిశూలం' అనే నాటకం వ్రాసి వారికి అంకిత మివ్వాలి.

వెంకట. ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు పెద్ద నవలల పోటీ పెట్టారు నీకు తెలిసిందేగా– ఎక్కువ వ్యవధి కూడా లేదు.

విశ్వ. అదీ వ్రాద్దాం. నేను చెపుతాను, నీవు వ్రాయి. ఏకాగ్రతతో వ్రాయాలి. ధర్మం యొక్క విశ్వరూపం చూపాలి. పేరు వేయిపడగలు. ఇవన్నీ ముగించి రామాయణంలోకి వెళ్తాను. రామాయణం అవ్యవధానంగా వ్రాసేదికాదు. నన్ను పదినిమిషాలు ఒంటరిగా వదలి వెళ్ళండి, పిలుస్తాను రండి. నామనసులో పద్యాలు సుళ్లు తిరుగుతున్నాయి

(రామమూర్తి, వెంకటేశ్వర్లు బయటకు వెళ్తారు. కొంతసేపు విరామ సంగీతం)

రామమూర్తి!, వెంకటేశ్వర్లు! (లోపలికి వస్తారు) ఇది దివ్యముహూర్తం. రాముడు సీతమ్మతో కలసి దర్శనమిచ్చినవేళ. శివుని సేవిస్తున్నప్పుడు యీ ఘటన జరిగింది కనుక 'మాస్వామి' పద్యాలతో శ్రీకారం చుట్టాను. నాది "రామాయణ కల్పవృక్షము. వినండి".

శ్రీమంజూషిక, భక్తరక్షణకళాశ్రీచుంచు, వా నందవ
ల్లీమంజు ప్రసవంబుఁ, జిద్గగన ప్రాలేయాంశువున్, మోక్షల
క్ష్మీమాణిక్యవినూత్నమేఖల, కటాక్షీభూతనీహారరుక్
శ్రీమంతంబయి పొల్చు వెల్గు నొకఁడే సేవింతు, విశ్వేశ్వరా!

కైలాసాచలసానువాసము, వృషస్కంధాగ్రసంస్థాయి, త
త్ప్రాలేయాచలకన్యకాకుచతటీపర్యంకనిద్రాగతం,
బాలోలాగ్రజటాధునీఘటితనాకౌకస్సరిత్కంబు, దే

హాలంకారిత లేలిహానము, వెలుం గర్చింతు, విశ్వేశ్వరా!

మన తండ్రి కోరికా, ఆజ్ఞ గదా ఇది :

వ్రాసిన రామచంద్రుకథ వ్రాసితవం చనిపించుకో వృథా
యాసముగాక కట్టుకత లైహికమా? పరమా? యటంచుఁ దాఁ
జేసిన తండ్రియాజ్ఞయును జీవునివేదన రెండు నేకమై
నా సకలోహవైభవసనాథము నాథకథన్ రచించెదన్.

రామాయణం వాల్మీకిముని కరుణచేతనే కదా మనలోకంలో ప్రవర్తిల్లినది – వినండి

అచ్ఛమైన యమృత మమరులు త్రావినా
రోయి! దాని కే నసూయపడను
పరమమౌనియైన వాల్మీకికృతరామ
సత్కథాసుధారసంబుఁ ద్రావి

సర్వకావ్యవాక్కు జనియించె నే మౌని
వదన సీమనుండి వానిఁదెలఁతు
సర్వశిల్పభూమి సర్వలక్షణలక్ష్య
నవవిధాతృభూతు నాకుజాతు

ఈ సంసార మిదెన్ని జన్మలకు నేనీ మౌనివాల్మీకి భా
షాసంక్రాంతఋణంబుఁ దీర్పఁగలదా ? సత్కావ్యనిర్మాణరే
ఖాసామగ్రి ఋణంబుఁ దీర్పఁగలదా ? కాకుత్థ్సుఁడౌ స్వామిగా
థాసంపన్నము భక్తిఁ దీర్చినను ద్వైతాద్వైతమార్గంబులన్

వెంకట. అన్నా – ఇది అవతారికా!

విశ్వ. అవును.

నేను శివారాధనలో నుండగా రామచంద్రుడు సతీ సమేతంగా కనిపించాడు, శివునకు తనకు అభేదమని తెలియపరచుటకు. నేను రామాయణము హరిహరాద్వైతపరంగా వ్రాస్తాను. కాదు, రాముడే వ్రాయిస్తాడు. ఇదిగో

బాలకాండలో మొదటి పద్యం

ఆత్మ నిత్య మ్మకాలాద్యవచ్ఛిన్నమ్ము
సచ్చిదానందసంపచ్చయమ్ము
అద్వితీయ మ్మేక మపరిణామప్రాప్త
మపరిమేయ మ్మది యచ్చ తెలివి
అట్టి జ్ఞానముతోడ నైకకాలికముగా
నాదిమునుల్ గల రా ప్రభువులు
యోగనిద్రాముద్ర నూని తామే యద్దై
యదియ తామై యుందు రమృతకళలు

ఆత్మతో నాది మునులెట్టు లవనితోడ
నాదినృపు లైకకాలికులై చరింత్రు
ఆనృపులయందు నిక్ష్వాకు వంబుజాప్తు
మనుమఁ డొప్పు వైవస్వతమనువుకొడుకు

ఆ స్వామి నవ్వులోని దయ, ఆ తల్లి మాటలోని మాధుర్యం నాజీవితమంతా వీడవు - ఇక అవే నా ఉచ్ఛ్వాసనిశ్వాసలు. నేను వాటిని పరిపరివిధాలుగా నా రామాయణంలో నిక్షిప్తం చేస్తాను. రామాయణ కల్పవృక్షాన్ని సర్వకవితా శిల్పక్షేత్రంగా చేస్తాను. వ్యాఖ్యానప్రాయంగా వ్రాస్తాను. సంస్కృతాంధ్ర మహాకవుల కావ్యరీతులను గ్రహించిన తెలివిడితో వ్రాస్తాను. తెలుగునేల పవిత్రం అయ్యేటట్లు రఘునాయక చరిత్ర నాకవాహినులను ప్రవహింపచేస్తాను. తెలుగువారు కుత్తుక బంటిగా త్రావి కావ్యానందంలో ఓలలాడేటట్లు సీతారాముల ప్రణయ సరిత్తులను ప్రవహింపచేస్తాను. కవితారూప తపస్సు చేస్తాను, రామాయణ కల్పవృక్ష రచన నా జీవితాశయం, పరమార్థం.

రా.వెం. (అన్న పాదాల మీదపడి) మేము ధన్యులం.

విశ్వ. శుభం

శ్రీనందమూరు నిలయా!
ప్రాణాంతర్దీపికా! కృపాపరతంత్రా!
నానానిగమశిఖాగ్ర
జ్ఞానాకృతి! భక్తజనవశా! విశ్వేశా!

- ఇది అంకురం -

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Ramayana+Kalpavrukshaavataranam+Rupakam](http://kinige.com/book/Ramayana+Kalpavrukshaavataranam+Rupakam)**

* * *